RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక



క్రికెట్‌ను కొన్నేళ్లు ఆస్వాదించాలని అనుకుంటున్నా

5 లో

ఎడిటర్: దూసరి రవీందర్ గౌడ్ | సోమవారం 28 అక్టోబర్ 2024 | సంపుటి : 12 | సంచిక : 282 | పేజీలు : 8 | వెల : 4/-

## ముగిసిన టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్..

### పోటీ భారీగా తగ్గే ఛాన్స్!



హైదరాబాద్, అక్టోబర్ 27: పలు వివాదాల నడుమ ప్రారంభమైన తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు ఆదివారంతో ముగిశాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో మొత్తం 46 పరీక్ష కేంద్రాల్లో అక్టోబర్ 21వ తేదీ నుంచి గ్రూప్ 1 పరీక్షలు

మిగతా 3 లో

ఓ వీకెండ్ పార్టీ ఇప్పుడు పొలిటికల్‌గా హాట్ టాపిక్ అయ్యింది.. హైదరాబాద్ శివారు జన్వాడలో జరిగిన రేవ్ పార్టీ జరగడం.. తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తోంది.. పార్టీలో పాల్గొన్న వాళ్లలో డ్రగ్స్ తీసుకున్నట్టు తేలింది. ఒకరే అయినా.. హైప్రొఫైల్ కేసు కావడంతో.. ఈ న్యూస్ బయటకు రావడం ఆలస్యం రాజకీయంగానూ విమర్శలు మొదలయ్యాయి..



# రేవ్ పార్టీ ప్రకంపనాలు

## నగర శివారులో సంచలన ఘటన

### కేటీఆర్ బావమర్ది రాజ్ పాకాలపై రెండు కేసులు నమోదు

- 10 ఫారిన్ లిక్కర్ బాటిళ్లు లభ్యం
- పార్టీలో పాల్గొన్న 35 మందికి డ్రగ్స్‌పరీక్షలు
- రాజ్‌పాకాల విల్లాలో ఎక్సైజ్ సోదాలు
- అధికారులను అడ్డుకున్న బీఆర్‌ఎస్‌నేతలు
- బీఆర్‌ఎస్‌ఎమ్మెల్యేలు, నేతల అరెస్ట్
- తెలంగాణ రాజకీయాల్లో డ్రగ్స్ కలకలం

హైదరాబాద్, అక్టోబర్ 27 :

హైదరాబాద్ శివారు జన్వాడలో శనివారం రాత్రి ఓ రేవ్ పార్టీ జరిగింది.. రాజ్ పాకాలకు చెందిన ఈ ఫామ్‌హౌస్‌లో పార్టీకి 35 మంది హాజరయ్యారు. ఈ పార్టీపై పోలీసులకు నిన్న రాత్రి ఫిర్యాదు అందడంతో.. నార్సింగి పోలీసులు, సైబరాబాద్ ఎస్ వోటీ బృందాలతోపాటు ఎక్సైజ్ పోలీసులు ఫామ్‌హౌస్‌కి వెళ్లి తనిఖీలు చేశారు. అక్కడ హై ఫై పార్టీ జరుగుతున్నట్టు గుర్తించారు. పార్టీలో ఉన్న వారికి డ్రగ్స్ టెస్టు చేస్తే.. విజయ్ మద్దూరికి కొకైన్ పాజిటివ్ వచ్చింది.

మిగతా 2 లో

### డీజీపీ జితేందర్‌కు కేసీఆర్ ఫోన్



జన్వాడ ఫామ్‌హౌజ్ ఘటనపై బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. ఆదివారం సాయంత్రం డీజీపీ జితేందర్‌కు ఫోన్ చేశారు. సెర్చ్ వారెంట్ లేకుండా పోలీసులు ఎలా తనిఖీలు చేస్తారని ప్రశ్నించారు. వెంటనే సోదాలు ఆపేయాలని కోరారు. కాగా, హైదరాబాద్ శివారు రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్‌లో రాజ్ పాకాల సోదరుడి ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీఆర్‌ఎస్ నేతలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పరిస్థితి అదుపు తప్పడంతో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో విషయం తెలుసుకున్న కేసీఆర్.. డీజీపీకి ఫోన్ చేసి అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తనిఖీలు ఆపేయాలని రిక్వెస్ట్ చేశారు.



## దావత్ చేసుకుంటే తప్పా?

కుటుంబ ఫంక్షన్‌ను రేవ్ పార్టీగా చిత్రీకరించే కుట్ర : కేటీఆర్

ఫాంహౌస్ ఘటన పక్కా స్కెచ్: హరీశ్‌రావు

కుటుంబ ఫంక్షన్లు చేసుకునే స్వేచ్ఛ కూడా లేదా?

రేవంత్ రెడ్డి కుట్రపూరిత చర్యకు పాల్పడ్డారు

జైళ్లకు పంపినా.. ప్రజల కోసం పోరాటం ఆపం

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02



## రేవ్‌పార్టీపై సమగ్ర దర్యాప్తు జరపాలి

- ఫాంహౌస్ ఎవరిదైనా వదలొద్దు: కిషన్‌రెడ్డి
- బావమరిది ఫంక్షన్‌కి కేటీఆర్ వెళ్లలేదా?
- సుద్దపూస.. ఇప్పుడేమంటాడో?: సంజయ్

02



## డ్వాక్రా మహిళలు.. త్వరలో బస్ ఓనర్స్

రుణాలు ఇప్పించి బస్సుల కొనుగోలు

ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా లాభాలు

స్త్రీల ఆర్థికాభివృద్దే ప్రజాప్రభుత్వ లక్ష్యం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు

ఆర్టీసీలో డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చి బస్సులు కొనుగోలు చేయిస్తామని పేర్కొన్నారు. ఆ బస్సులను ఆర్టీసీ సంస్థకు అద్దెకు

మిగతా 3 లో

ఇప్పుడు మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిమని, ఈ నగరం అభివృద్ధి చేయడానికి యాదవ సోదరులు అండగా నిలబడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకృష్ణుడు కూడా ధర్మం వైపు నిలబడ్డాడని, అందుకే కురుక్షేత్రంలో అధర్మం ఓడిందని, ధర్మం గెలిచిందన్నారు. 'యాదవ సోదరులారా.. ధర్మం వైపు నిలబడండి.. అధర్మాన్ని ఒడిద్దాం'.. అని పిలుపునిచ్చారు.

హైదరాబాద్, అక్టోబర్27: ఏ శక్తులు అడ్డొచ్చినా హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకుంటుందని, మూసీ పరీవాహక ప్రాంతవాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తామని స్పష్టం చేశారు. ఇక నుంచి ప్రతి సంవత్సరం సదర్

మిగతా 3 లో



# ధర్మం వైపు నిలబడండి

### నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కాదనలేనిది

నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తాం

సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణం

ఇక నుంచి సదర్ ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తాం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం




## హైదరాబాద్‌లో 163 సెక్షన్ విధింపు

ఐదుగురికి మించి గుమికూడవద్దు

సభలు, సమావేశాలు, నిరసనలపై నిషేధం

నేడు కానిస్టేబుళ్ల సచివాలయ ముట్టడి

03



03

## 26న పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశం

రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో..

# రేవ్‌పార్టీపై సమగ్ర దర్యాప్తు జరపాలి

**హైదరాబాద్/గజ్వేల్, అక్టోబరు 27 :** జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫాంహౌస్ ఎవరిదైనా దర్యాప్తు జరపాల్సిందేనన్నారు. రాజకీయాలకు అతీతంగా దర్యాప్తు జరగాలని, చట్టాన్ని తనపనితాను చేసుకోనివ్వాలని ప్రభుత్వానికి సూచించారు. దొంగ వీడియోలు తీసి దేశవ్యాప్తంగా జడ్జిలకు పంపిన చరిత్ర ఉన్న బీఆర్ఎస్ కూడా ఇప్పుడు తమపై డ్రగ్స్ కేసులు అక్రమంగా పెడుతున్నారంటూ పెడబొబ్బలు పెడుతోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఫాంహౌస్ ఫైల్స్ పేరిట ఐదు గంటల పాటు సినిమా చూపించారని గుర్తుచేశారు. నాడు కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకోగా, ఇప్పుడు కాంగ్రెస్ నేతలు సామూహికంగా దోచుకుంటున్నారని, రాష్ట్రాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని దుయ్యబట్టారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. గడిచిన పది నెలల్లో జరిగిన ఒప్పందాలు, చేసిన అప్పులు, ఆస్తుల వివరాలతో మొత్తం ఆర్థిక పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క హామీని కూడా అమలు చేయలేని దుస్థితిలో ఉన్న ప్రభుత్వం, లక్షా యాభై వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తామంటూ ఎగిరెగిరి పడుతోందని దుయ్యబట్టారు. తెలంగాణకు కేంద్రం అన్యాయం చేసిందంటూ కేసీఆర్ పదేళ్లు మాట్లాడగా.. ఇప్పుడు సీఎం రేవంత్ కూడా అదే పల్లవి ఎత్తుకున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు.



### ఫాంహౌస్ సీసీ ఫుటేజీ బయటపెట్టాలి

జన్వాడ ఫాంహౌస్ సీసీ ఫుటేజీ బయట పెట్టాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీనో లేక 'రావు'ల పార్టీనో జరిగినట్లు తెలిసిందని, ఈ ఫాంహౌస్ సీసీ ఫుటేజీని పోలీసులు బయటపెట్టా లని డిమాండ్ చేశారు. హైదరాబాద్ చుట్టూ వారాంతాలు వచ్చాయంటే రేవ్ పార్టీలని, రావు పార్టీలని.. విదేశీ మద్యంతో పాటు కొకైన్, డ్రగ్స్ తీసుకొచ్చి డ్రగ్స్ మాఫియాను పెంపొందిస్తున్నా రని ఆరోపించారు. జన్వాడ ఫాంహౌసలో వీఐపీల పిల్లలు ఉన్నారని వార్తలు వస్తున్నాయని, సీఎం రేవంత్‌రెడ్డి వారితో కుమ్మక్కు కాకపోతే వెంటనే సీసీటీవీ ఫుటేజీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### సుద్దపూస.. ఇప్పుడేమంటాడో..?: సంజయ్

జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ట్విటర్ టిల్లు సహా ఆయన కుటుంబ సభ్యుల పాస్‌పోర్టులను సీజ్ చేయాలని, ఈ కేసు నుంచి ట్విటర్ టిల్లును, ఆయన కుటుంబ సభ్యులను తప్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సీసీ ఫుటేజీలను వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. ట్విటర్ టిల్లు బామ్మర్ది ఫాంహౌస్ 'రేవ్ పార్టీ' కేసును నీరుగార్చే కుట్ర మొదలైందని సంజయ్ ఓ ప్రకటనలో ఆరోపించారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న వాళ్లు కూడా ఈ పార్టీలో ఉన్నట్లు తెలిసిందని.. కొందరు పోలీసులు కావాలనే టిల్లును తప్పించారని ఆరోపించారు. హోంశాఖ సీఎం వద్దే ఉన్నా ఎందుకు సమగ్ర విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని తాము చెబుతున్నది నిజమేనని మరోసారి రుజువైందన్నారు. "తెలంగాణలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారుస్తామన్న ప్రభుత్వ ప్రకటనలన్నీ డొల్లేనా? డ్రగ్స్ రహిత రాష్ట్రమంటే కేటీఆర్ కుటుంబ సభ్యులను తప్పించడమేనా?" అంటూ ప్రశ్నలవర్షం కురిపించారు. "అక్రమ నిర్మాణాలంటూ పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లను కూలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మించిన ట్విటర్ టిల్లు ఫాంహౌసను ఇంతకాలం ఎందుకు కూల్చలేదు? జన్వాడ ఫాంహౌసలో దాచుకున్న ముఖ్యమైన ఫైళ్లన్నీ ఓ స్టార్ హోటల్‌కు తరలించారు. ఈ విషయం తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? టిల్లు బామ్మర్ది ఫాంహౌసలో జరిగిన రేవ్ పార్టీలో ఆయన కుటుంబ సభ్యులున్నా ఉద్దేశపూర్వకంగా తప్పించారు. డ్రగ్స్ దొంగలు పారిపోయేలా చేశారు. దానికి సహకరించిన వ్యక్తులెవరు? ఇది పక్కా డ్రగ్స్ పార్టీయే. ట్విటర్ టిల్లు.. ఏమీ ఎరగనట్లు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో విచారణ జరిపితే ఆయన చావు తెలివి తేటలు బయట పడతాయి" అని సంజయ్ స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులతో సహా రేవ్ పార్టీలో పాల్గొన్న వారందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలన్నారు. "మీ సొంత బామ్మర్ది ఇంటి ఫంక్షన్ జరిగితే.. నువ్వు వెళ్లలేదంటే నమ్మేదెలా? ఆ ఫంక్షన్‌కు నీతోపాటు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు వెళ్లారా? లేదా? నువ్వే సొంతంగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లింది నిజమా? కాదా?" చెప్పాలంటూ సంజయ్.. కేటీఆర్‌ను ప్రశ్నించారు. కేటీఆర్ తన ఫ్యామిలీని అడ్డుపెట్టుకుని అక్కడి నుంచి తప్పించుకున్నది నిజమా కాదా? చెప్పాలని డిమాండ్ చేశారు. మీ బామ్మర్ది ఫంక్షన్‌కు తెలంగాణవాదానికి ముడిపెడతావేంటి? దీని వెనక మతలబేంటి? మామూలు ఫంక్షన్ అయితే డీజీపీతో మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడాల్సిన అవసరం ఏమొచ్చింది? అని నిలదీశారు.

# ఫ్యామిలీ ఫంక్షన్‌ను రేవ్ పార్టీగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు

### మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్, అక్టోబరు 27 :** జన్వాడలో శనివారం రాత్రి జరిగిన పార్టీ వ్యవహారం పై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. కేటీఆర్‌పై బురదజల్లడంలో భాగంగానే కేటీఆర్ బావమరిదిపై డ్రగ్స్ కేస్ అంటూ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ట అని ట్విట్టర్ వేదికగా రాసుకొచ్చారు. అదే ట్వీట్‌లో ప్రజల దృష్టి మళ్లించేందుకు జన్వాడ ఫాంహౌజ్‌లో రేవ్ పార్టీలు జరిగాయంటూ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు చేస్తోందని అన్నారు. రాజ్ పాకాల నివాసంలో ఫ్యామిలీ ఫంక్షన్ ఉందని ముందుగానే ప్రభుత్వ పెద్దలకు తెలుసని.. పక్కా ప్లాన్ ప్రకారమే ఫ్యామిలీ ఫంక్షన్‌పై దాడిచేసి దాన్ని రేవ్ పార్టీగా చిత్రీకరించే ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని హరీశ్ రావు అన్నారు. అలాగే రెండు రోజుల నుంచి రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో శని, ఆదివారాల్లో రాష్ట్రంలో బాంబులు పేలుతాయని అనడం, చెప్పినట్లుగానే ఇళ్లపై దాడులు చేయడం చూస్తే.. ఇది ప్రభుత్వం రూపొందించిన స్కెచ్ అని స్పష్టం అవుతోందని ఆరోపించారు. అలాగే వృద్ధులు, చిన్నపిల్లలు, భార్యాభర్తలు ఉన్న ఫ్యామిలీ ఫంక్షన్‌ను డ్రగ్స్ పార్టీగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేటీఆర్, ఆయన సతీమణి, ఆ ఫ్యామిలీ ఫంక్షన్‌కి వెళ్లకపోయినా వెళ్లినట్టు చిత్రీకరిస్తున్నారని.. కేటీఆర్ వ్యక్తిత్వాన్ని, ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్య తప్ప మరేమీ కాదని అన్నారు. రాష్ట్ర



పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ ఒత్తిళ్లకు లొంగవద్దని, నిజాయితీగా ఉన్నది ఉన్నట్టు చెప్పాలని, వ్యవస్థపై అపనమ్మకం కలిగేలా ప్రవర్తించవద్దని విజ్ఞప్తి చేశారు. రోజురోజుకు ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ డ్రామా ఆడుతున్నారని.. రాజకీయాల్లో తమను నేరుగా ఎదుర్కోలేక కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకొని చీప్ పాలిటిక్స్ చేయడం మానుకోవాలని హెచ్చరిస్తున్నానని ఈ సందర్భంగా హరీష్ రావు రాసుకొచ్చారు.





# రేవ్ పార్టీ ప్రకంపనాలు

(మొదటిపేజీ తరువాయి)

ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. పార్టీలో అనుమతి లేని విదేశీ మద్యం, గేమింగ్ కాయిన్స్, క్యాసినో మెటీరియల్ గుర్తించారు.. రాజ్‌పాకాలపై ఎన్‌డీపీఎస్, ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



చేశారు. రేవ్‌పార్టీ కేసులో ఏ1గా కార్తీక్, ఏ2గా రాజ్ పాకాల పేర్లను చూపించారు. రేవ్ పార్టీకి 35 మంది హాజరయ్యారు.. వీరిలో 14 మంది మహిళలు కూడా ఉన్నారు.. పార్టీలో డ్రగ్స్ ఆనవాళ్లు కనిపించడంతో స్నిఫర్ డాగ్స్‌ను కూడా రంగంలోకి దించి పూర్తి స్థాయిలో తనిఖీలు చేశారు.. ఫామ్‌హౌస్‌లో 10 లీటర్ల అనుమతిలేని ఫారిన్ లిక్కర్ , 10 ఇండియన్ మేడ్ లిక్కర్ బాటిల్స్ సీజ్ చేశారు.. జన్వాడలో పార్టీకి ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ నుంచి ఎలాంటి పర్మిషన్ లేదని పోలీసులు తెలిపారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. రేవ్ పార్టీలో ఇప్పటివరకు డ్రగ్స్ దొరకనట్లుగా ఆనవాళ్లు లేవని.. అక్కడ దొరికిన అక్రమ మద్యం ఎలా వచ్చిందనే దానిపై ఆరా తీస్తున్నామని తెలిపారు. కేసులో ఏ2గా ఉన్న రాజ్ పాకాల ప్రస్తుతం పరారీలో ఉన్నారన్నారు.

### రేవ్ పార్టీ కాదు.. దీపావళి కానుక - బాల్క సుమన్



ఇక, ఈ వ్యవహారంపై బాల్క సుమన్ ఆసక్తికర వ్యాఖ్య లు చేశారు. జున్వాడ ఫామ్ హౌస్‌లో జరిగింది రేవ్ పార్టీ కాదన్నారు. కేవలం దీపావళి సందర్భంగా కుటుంబ సభ్యులకు చిన్న పార్టీ ఏర్పాటు చేసుకున్నారని.. దీనిని కూడా రేవ్ పార్టీ అంటారా? అని ప్రశ్నించారు. అయితే.. కొకైన్ సేవించినట్టు వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. ఇది ఉద్దేశ పూర్వకంగా మాజీ మంత్రి కేటీఆర్‌ను ఇరుకున పెట్టేందుకు చేసిన చర్యగా ఆయన పేర్కొన్నారు.



# దావత్ చేసుకుంటే తప్పా?

**కుటుంబ ఫంక్షన్‌ను రేవ్ పార్టీగా చిత్రీకరించే కుట్ర : కేటీఆర్**

**ఫాంహౌస్ ఘటన పక్కా స్కెచ్: హరీశ్‌రావు**

**కుటుంబ ఫంక్షన్లు చేసుకునే స్వేచ్ఛ కూడా లేదా?**

**రేవంత్ రెడ్డి కుట్రపూరిత చర్యకు పాల్పడ్డారు**

**జైళ్లకు పంపినా.. ప్రజల కోసం పోరాటం ఆపం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, అక్టోబరు 27 :** బంధువులు, కుటుంబ సభ్యులతో జరుపుకున్న ఫంక్షన్‌ను రాజకీయ కక్షతో రేవ్ పార్టీగా చిత్రీకరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆదివారం నందినగర్‌లోని తన నివాసంలో ఆయన మీడియాతోమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, రేవంత్‌రెడ్డి చేస్తున్న అక్రమాలు, అవినీతిని ఎత్తి చూపుతున్నందుకే బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టి భయపెడుతున్నారని చెప్పారు. తన బావమరిది రాజ్‌పాకాల జన్వాడలో సొంత ఇల్లుకట్టుకొని అక్కడికి నివాసం మార్చిన సందర్భంగా జరిగిన ఫంక్షన్ పై రేవంత్‌రెడ్డి కుట్రపూరిత చర్యకు పాల్పడ్డారన్నారు. ఒక కుటుంబం తమ బంధువులతో దావత్ చేసుకోవడానికి కూడా ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలా? కుటుంబ ఫంక్షన్‌లు చేసుకునేందుకు కూడా ఈ రాష్ట్రంలో స్వేచ్ఛ లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. జన్వాడలో ఫంక్షన్ జరిగిన ప్రదేశం ఫామ్ హౌస్ కాదని తన బావమరిది రాజ్‌పాకాల ఇల్లు అని ఆయన వెల్లడించారు. శనివారం రాత్రి 11గంటల నుంచి అక్కడ రేవ్‌పార్టీ జరిగినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని, అసలు రేవ్ పార్టీ అర్థం తెలుసా? అని ఆయన ప్రశ్నించారు. ఆ ఫంక్షన్‌లో 70 ఏళ్ల తన అత్తమ్మ, రెండేళ్లు, నాలుగేళ్లు, ఏడేళ్ల పిల్లలు, భార్యభర్తలు, కుటుంబ సభ్యులు ఉన్నారని, పురుషులు, మహిళలు అంటూ వేరు చేసి దాన్ని మరోరకంగా చిత్రించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్, సీఐ.. స్నిఫర్ డాగ్స్‌తో సహా అక్కడికి వెళ్లామని, తనిఖీల్లో ఎటువంటి డ్రగ్స్ లభించలేదని చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అక్కడ మూత్ర పరీక్షలు చేశారని, తన బావమరిదితో సహా.. 14 మందికి టెస్ట్ చేస్తే ఒకరికి పాజిటివ్ వచ్చిందన్నారు. ఆ వ్యక్తి ఎక్కడ డ్రగ్స్ తీసుకున్నారో తేల్చాల్సింది సంబంధిత విభాగాలేనన్నారు. డ్రగ్స్ కూడా లభించని ప్రదేశంలో.. 4 విదేశీ మద్యం బాటిళ్లు ఉండాల్సిన చోట 8 బాటిళ్లు ఎక్కువగా ఉన్నాయని కేసు పెట్టామన్నారని కేటీఆర్ చెప్పారు. సాయంత్రానికే మొత్తం మారిపోయిందంటు న్నారని, డ్రగ్స్‌కు సంబంధించి 25, 27, 29 సెక్షన్ల కింద కేసులు పెట్టినట్లు తెలుస్తోందన్నారు. అక్కడ డ్రగ్స్ దొరకకుండానే ఈ కేసులు ఎలా పెడతారని కేటీఆర్ ప్రశ్నించారు. ఆ ఫంక్షన్ నుంచి 5 నిమిషాల ముందే తాను అక్కడి నుంచి వెళ్లినట్లు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, తాను అక్కడే ఉన్నానని కొన్ని ప్రసార మాధ్యమాల్లో అసత్య ప్రచారం జరుగుతోందని, తన భార్యపై, కుటుంబ సభ్యులపై ఇష్టం వచ్చినట్లు ప్రసారం చేయడం ఏమాత్రం తగదన్నారు. శనివారం సాయంత్రం 7గంటలకు తాను మాజీ సీఎం కేసీఆర్ దగ్గర ఎర్రవెల్లిలో ఉన్నానని, ఆ తర్వాత హైదరాబాద్‌కు చేరుకొని తన ఇంట్లో కుమార్తెతో కొద్దిసేపు మాట్లాడి.. ఆ తర్వాత ఇంట్లోనే పడుకొని పోయానని.. ఆ ఫంక్షన్‌కు వెళ్లలేకపోయానని కేటీఆర్ వివరణ ఇచ్చారు. పొలిటికల్ బాంబులు పేలుతాయని కాంగ్రెస్ నాయకులు అంటే ఏదో అనుకున్నానని, ఇలా కుట్రపూరితమైన చర్యలకు పాల్పడతారని అనుకోలేదని కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ పార్టీని, తనను ఎదుర్కోలేక చివరకు తన బంధువులు, కుటుంబ సభ్యులను ఇబ్బంది పెడుతున్నారని ఇది వారి చేతగానితనానికి నిదర్శనమన్నారు. తమను జైల్లో పెట్టినా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరంతరం పోరాటం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

# ధర్మం వైపు నిలబడండి

(మొదటిపేజీ తరువాయి)

సమ్మేళనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించ నున్నట్టు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిపార్క్ ధర్నా చౌక్ వద్ద యాదవ్ సదర్ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవుల పాత్ర ఎంతో ఉందని పేర్కొన్నారు. సదర్ సమ్మేళనాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే రోజుల్లో యాదవులకు రాజకీయా ల్లో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం ఉంటుందని సీఎం రేవంత్ చెప్పారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కాదనలేనిదని, నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. హైదరాబాద్ నగరంలో యాదవ సోదరులు పశు సంపదను పెంచి పోషించారు. ఆనాడు మూసీ పరివాహక ప్రాంతాల్లో యాదవ సోదరులు పశు గ్రాసాన్ని పెంచుకునేవారన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలోని ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారని.. దీన్ని దృష్టిలో పెట్టుకుని మూసీ పునర్జీవన కార్యక్రమంలో యాదవులు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మూసీ పుర్జీవన ప్రాజెక్టును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు.




ముషీరాబాద్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్ గెలిస్తే.. ఆయన మంత్రి అయ్యేవారని సీఎం రేవంత్ తెలిపారు. అంజన్ కుమార్ యాదవ్ ఓడిపోయినప్పటికీ.. ఆయన కుటుం బానికి తగిన ప్రాధాన్యం కల్పించామని చెప్పారు. ఇది ఇలావుండగా, కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా వేదికపై సీఎం రేవంత్ రెడ్డి చిందేశారు. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కోరిక మేరకు సీఎం రేవంత్ స్టెప్పులేశారు. ఈ సందర్భంగా దున్నపోతుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



## డ్వాక్రా మహిళలు.. త్వరలో బస్ ఓనర్స్

- రుణాలు ఇప్పించి బస్సుల కొనుగోలు
- ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా లాభాలు
- స్త్రీల ఆర్థికాభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు

**ఖమ్మం, అక్టోబర్ 27 :** ఆర్టీసీలో డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చి బస్సులు కొనుగోలు చేయిస్తామని పేర్కొన్నా రు. ఆ బస్సులను ఆర్టీసీ సంస్థకు అద్దెకు ఇప్పించి, దాని ద్వారా వచ్చే లాభాలతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా ప్రణాళికలు తయారుచేస్తున్నామని వివరించారు. ద్వారా మహిళలు త్వరలో బస్సుల ఓనర్స్ అవుతారని చెప్పారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ పరిధిలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఫీడింగ్ రూమ్, ఎస్బీఐ బ్యాంకు, భోజనశాల, బస్‌షెల్టర్లను భట్టి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. మహిళల ఆర్థికాభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. తెలంగాణ ఈ దేశానికి ఆదర్శంగా నిలబడాలని ఆకాక్షించారు. మహిళా సంఘాలకు ఎన్ని వేల కోట్ల రుణాలైనా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మొదటి సంవత్సరం రూ.25వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వనున్నట్లు వివరించారు. ఐదేళ్లలో రూ.లక్షకోట్ల రుణాలు ఇప్పించి, వడ్డీ ప్రభుత్వం కడుతుందని పేర్కొన్నారు. మహిళలు తీసుకున్న డబ్బుతో పెట్టుబడులు, వ్యాపారం చేయాలని సూచించారు. ట్రైనింగ్ ఇప్పించి వ్యాపారం చేయిస్తామని సూచించారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తాం. ప్రతి నియోజకవర్గంలో మహిళం కోసం చిన్నచిన్న పరిశ్రమలు పెట్టడానికి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు భట్టి ప్రకటించారు. ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థికంగా నిలబడాలనేది తమ కోరిక అని, ఈ క్రమంలోనే వారికి అన్ని సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. ఈ అవకాశం వినియోగించు కోవాలని మహిళలకు వివరించాలని, ఐకేపీ సిబ్బంది, అధికా రులదే బాధ్యత అని ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ తీసుకువచ్చి మహి తలను భాగస్వాములను చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు.



## 26న పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశం

**ఢిల్లీ, అక్టోబర్ 27 :** నవంబర్ 26న పార్లమెంటు ఉభయసభలు ప్రత్యేకంగా సమావేశం కానున్నాయి. భారత రాజ్యాంగానికి ఆమోదం లభించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించిన పార్లమెంటు సెంట్రల్ హాల్‌లోనే ఉభయసభల సభ్యులు సమావేశమవుతారు. రాజ్యాంగానికి ఆమోదం లభించినప్పటి నుంచి ఇప్పటివరకు వివిధ ఆర్టికల్స్, చట్టాల్లో జరిగిన మార్పులు, చేర్పుల గురించిన విషయాలు ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. కాగా, గతంలో నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. అయితే 2015 లో అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని ఆ రోజును రాజ్యాంగ దినోత్సవంగా మార్చారు.

## కేసీఆర్‌సిగ్గుందా?

- డీజీపీకి ఫోన్ చేయడం షేమ్.. షేమ్..
- ఆదిలాబాద్‌ఎమ్మెల్యే పాయల్‌శంకర్

**హైదరాబాద్, అక్టోబర్27:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 'రేవ్' ఘటనలో తన కుటుంబాన్ని రక్షించాలంటూ డీజీపీకి ఫోన్ చేసినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని, ఇదే నిజమైతే కేసీఆర్ కు ఇంతకంటే సిగ్గు చేటు మరొకటి లేదని ఆదిలాబాద్‌ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. 10 ఏళ్ల పాలనలో పోలీసు లాఠీల దెబ్బలకు రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు విలవిల్లాడితే కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదన్నారు. ప్రజా సమస్యలపై కొట్లాడిన ఉద్యమకారులపై లాఠీ దెబ్బలు ఝుళిపించినప్పుడు కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు? పోడు భూములపై పోరాడిన గిరిజనులపై, గర్భిణీలను జైల్లో వేసినప్పుడు కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు? కన్న కొడుకు బినామీ సంస్థ వైఫల్యంవల్లే ఇంటర్మీడియట్ లో ఫెయిలై విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు? సొంత కొడుకు ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలోని నేరెళ్ల ఘటనలో దళితులపై పోలీసులు దారుణానికి ఒడిగట్టినప్పుడు ఏనాడూ నోరు మెదపలేదు? ఆనాడు లేవని నోరు... ఇప్పుడెందుకు లేచింది? ఏనాడూ డీజీపికి ఫోన్ చేయని కేసీఆర్ కు తెలంగాణ ప్రజల ప్రాణాలకంటే తన కుటుంబమే ఎక్కువైందా? అని ప్రశ్నించారు. రేవ్ పార్టీలో డ్రగ్స్ తీసుకుని, తాగి తందనాలాడితే డీజీపీకి ఫోన్ చేసి మాట్లాడటానికి సిగ్గు లేదా? తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడినని పదేపదే చెప్పుకునే కేసీఆర్ తప్పు చేసిన వాడిని దండించాలని చెప్పకుండా.. తన కుటుంబాన్ని కాపాడాలని డీజీపీకి ఫోన్ చేయడం షేమ్ షేమ్.. అంటూ విమర్శించారు.



## హైదరాబాద్‌లో 163 సెక్షన్ విధింపు

**హైదరాబాద్, అక్టోబర్ 27 :** ఏక్ పోలీస్ విధానం అమలు కోసం కుటుంబసభ్యులతో కలిసి బెటాలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న ఆందోళన ఉధృ తమైంది. యూనిఫాంలతో వచ్చి సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో బెటాలియన్ కానిస్టేబుళ్లను భయభ్రాంతులకు గురిచేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి చర్యలు చేపట్టింది. ఆర్టికల్ 311 ప్రకారం ఆదివారం 10 మంది కానిస్టేబుళ్లను విధుల నుంచి పూర్తిగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు హైదరాబాద్ నగరంలో ఆంక్షలు విధించింది. హైదరాబాద్ లో 24గంటల పాటు భార తీయ న్యాయ సురక్ష సంహిత 2023 సెక్షన్ 163 అమలు చేయనున్నట్టు నగర పోలీస్ కమిషనర్ ప్రకటించారు. 27వ తేదీ సాయంత్రం 6గంటల నుంచి 28వ తేదీ సాయంత్రం 8గంటల వరకు ఈ సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. దీని ప్రకారం ఐదుగురు. అంత కంటే ఎక్కువ మంది గుమిగూడ వద్దని, ధర్నాలు, సమావేశాలు, ర్యాలీలు ఏర్పాటు చేయవద్దని స్పష్టంచేశారు. కానీ.. బెటాలియన్ కానిస్టేబుళ్లు మాత్రం సర్కారు ఉక్కుపాదంపై వెనక్కి తగ్గేది లేదని.. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందలేమని పోరుబాట పడుతు న్నారు. శనివారం భార్యాపిల్లలతో రోడ్డెక్కిన కానిస్టేబుళ్లపై తెలంగాణ పోలీసు శాఖ క్రమశిక్షణా చర్యల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెటాలియన్లలో ఒకే రోజు 39 మందిని సస్పెన్షన్ చేస్తూ అర్ధరాత్రి వేళ ఉత్తర్వులు ఇచ్చింది. తమ సహోద్యోగులు సస్పెన్షన్ గురికావడంతో వారికి బెటాలియన్ కాని స్టేబుళ్లంతా బాసటగా నిలిచారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ సస్పెన్షన్ను వెనక్కి తీసుకోవాలని బెటాలియన్ల ముట్టడి చేపట్టారు. గంటలకొద్దీ బెటాలియన్ ముఖ ద్వారం వద్ద నిరసన చేపట్టినా.. కమాండెంట్ పట్టించు కోకపోవడంతో పట్టరాని కోపంతో రోడ్డెక్కారు. అనంతరం రాత్రి వేళ కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అయినప్పటికీ సర్కారులో చలనం రాకపోవడంతో ఉద్యమ కార్యాచరణ ప్రకారం సోమవారం సచివాలయ ముట్టడికి పిలుపుని చ్చారు. ఇప్పటికే రాష్ట్ర నలుమూలల నుంచి బెటాలియన్ కానిస్టేబుళ్లు నగరానికి బయలుదేరినట్టు సమాచారం, పోలీ సుల కాంక్షలు, తనిఖీలు నడుమ.. ఎత్తుకు పైఎత్తులు వేస్తూ నగరబాట పట్టిన బెటాలియన్ కానిస్టేబుళ్ల సచివా లయ ముట్టడి ఎక్కడికి దారితీస్తుందోనని సర్వత్రా ఆందోళన నెలకొన్నది.

## 10 మంది పోలీసులు డిస్మిస్

### ఆర్టికల్ 311(2) (5) ప్రకారం చర్యలు తీసుకున్నట్టు వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 27 :** ఏక్ పోలీస్ విధానం అమ లు కోసం ఆందోళన చేస్తున్న బెటాలియన్ కానిస్టేబుళ్లపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కుటుంబ సభ్యులతో కలసి ఆందోళన నిర్వహించిన నేపథ్యంలో శనివారం 39 మంది కానిస్టేబుళ్లపై పోలీస్ శాఖ క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. ఆదివారం సెలవురోజు అయిన ప్పటికీ తమ సహోద్యోగులపై పెట్టిన సస్పెన్షన్ వేటును ఎత్తివేయాలని ఆయా బెటాలియన్ల పరిధిలోని కానిస్టే బుళ్లు మరోసారి ఆందోళన నిర్వహించారు. సోమవారం పచి వాలయ ముట్టడికి కూడా పిలుపునిచ్చారు. బెటాలియన్ కానిస్టేబుళ్లను మరింత భయ భ్రాంతులకు గురిచేసేలా ఆదివారం రాత్రి 10 మంది కానిస్టేబుళ్లను సర్వీస్ నుంచి తొలగిస్తూ పోలీసు శాఖ ఉత్తర్వులు వెలువరించింది. ఆర్టికల్ 311(2) ప్రకారం చర్యలు తీసుకున్నట్టు పేర్కొంది. టీజీఎస్పీ ప్రతిష్టను దెబ్బ తీసేలా వీధుల్లో ఆందోళనలు చేపట్టడం వల్లే డిస్మిస్ చేస్తున్నట్టు ప్రకటించింది.



## దొరికిన దొంగలు ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారు

### - మంత్రి పొన్నం

**హైదరాబాద్, అక్టోబర్ 27 :** మందు పార్టీలో తాగి దొరికిన కేసులో సమర్థించుకోవడం, బుకాయిస్తే తప్పు ఒప్పయితదా ? కేటీఆర్ అని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. జన్వాడలో కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫాంహౌస్‌లో జరిగిన ఘటనలపై కేటీఆర్ తప్పేమి లేదన్నట్లుగా, మాదక ద్రవ్యాలు స్వీకరించడం మా జన్మహక్కనే విధంగా మాట్లాడారని మంత్రి కౌంటర్ ఇచ్చారు. స్థానికుల ఫిర్యాదు మేరకే పోలీసులు ఫాంహౌస్‌పై దాడులు నిర్వహించారని. దొరికిన దొంగలు ప్రభుత్వాన్ని బదనాం చేసే విధంగా కేటీఆర్ మాట్లాడడం సరికాదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో పెద్దయెత్తున మద్యం దొరకడాన్ని సమర్థించుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రజాహిత కార్యక్రమాల్లో ఉన్నారని, ఎలాంటి కక్ష సాధింపులు ఉండవని కూడా పొన్నం స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై బీజేపీ స్టాండ్ ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు.

## ముగిసిన టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్..



(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభమయ్యాయి. పోలీలసుతోపాటు పాటు జిల్లా కలెక్టర్లు పటిష్ట భద్రత ఏర్పాటు చేసి, సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించారు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు మొత్తం 7 పేపర్లకు జరిగాయి. అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు అన్ని పేపర్ల పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించారు. చివరి రోజైన ఆదివారం తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఏర్పాటుపై పరీక్ష జరిగింది. ఇక శనివారం నిర్వహించిన సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్ పరీక్షకు మొత్తం 31,383 మందికి గానూ కేవలం 21,181 మంది మాత్రమే పరీక్ష రాశారు. అంటే 67.4 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు టీజీపీఎస్సీ అధికారులు తెలిపారు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్ ప్రశ్నలు కఠినంగా ఉన్నట్లు పలువురు అభ్యర్థులు తెలిపారు. దీంతో ప్రశ్నలకు సమాధానాలు రాసేందుకు అభ్యర్థులు నానాతంటాలు పడ్డారు. ఒక్కో ప్రశ్న అర్థం చేసుకోవడానికే 2 నుంచి 3 నిమిషాల సమయం పట్టిందని, అయినా కొన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయలేకపోయా మని తెలిపారు. అటు గణితం సబ్జెక్టు అభ్యర్థులు సైతం ఈ పేపర్ రాసేందుకు ఇబ్బందులు పడ్డారు. ఈ పేపర్ ప్రభావం గ్రూప్ 1 ఎంపికపై పడుతుందని అభ్యర్థులు ఆందోళన పడుతున్నారు. మొత్తం 7 పేపర్లలో శుక్రవారం నాటి పేపర్ అత్యంత కఠినంగా ఉందని అభ్యర్థులు చెప్పారు. ఇక శనివారం షేక్‌పేటలోని నారాయణమ్మ ఇంజినీరింగ్ కాలేజీలో ఓ అభ్యర్థి కాపీయింగ్‌కు పాల్పడగా అధికారులు ఆ అభ్యర్థిని డిబార్ చేశారు. ఈ రోజు రాసిన పరీక్ష ఎలా ఉందనేది తెలియాల్సి ఉంది. మొత్తంగా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు సగటున 26 శాతం మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. అందువల్లనే 7 పేపర్లలో ఏ రోజున కూడా 70 శాతానికి హాజరు నమోదుకాలేదు. వాళ్లంతా కష్టపడి ప్రిలిమ్స్ రాసి, మెయిన్స్‌కి క్వాలిఫై అయిన వాళ్లే. అయినా పరీక్షలకు భారీగా అభ్యర్థులు డుమ్మా కొట్టారు. దీంతో గ్రూప్ 1 పోస్టులకు పోటీ తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.



## మంత్రి పొంగులేటిని అభినందించిన శేరి సతీష్‌రెడ్డి

**కూకట్‌పల్లి, నేటి ప్రస్థానం :** మూసీ నది అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా విదేశీ పర్యటన ముగించుకొని రాష్ట్రానికి విచ్చేసిన రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అభినందించారు. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నగరానికి తిరిగి వచ్చారు. మూసిని అభివృద్ధి చేయడంలో భాగంగా దక్షిణ కొరియాలోని సీయో నగరంలోని చెంగేయే చూన్ నదిని తిలకించడానికి ఎమ్మెల్యేల ప్రతినిధి బృందంతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెళ్లారు. విదేశీ పర్యటనను పూర్తి చేసుకొని వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతి కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, శేషగిరి నాయుడు, మొయిజ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి




**చర్లపల్లి, అక్టోబర్ 27 (నేటి ప్రస్థానం) :** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీచక్రి విద్య నీకేతన్ పాఠశాలలో ఏర్పాటుచేసిన 102వ బీపీ,షుగర్ మెడికల్ క్యాంపును నాగారం మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జన విజ్ఞాన వేదిక కాప్రా, కీసర,మల్కాజ్ గిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. నిరుపేదలకు ఉచితంగా బిపి,షుగర్,థైరాడ్ పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులు అందజేస్తూ 102వ మెడికల్ క్యాంపును విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు శుభాకాంక్షలు తెలియజేసారు. మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక కు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ఉప అధ్యక్షులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.. మెడికల్ క్యాంపుతో విజయవంతంగా నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక మండల కమిటీల నాయకులు,కార్యకర్తల సమిష్టి కృషి ఫలితం, ప్రతి ఒక్కరికి జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ క్యాంప్ కు వచ్చిన 175 మంది పేషెంట్స్ కి డాక్టర్లు పరీక్షలు చేసి వారికి కావలసిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దసరత్,డాక్టర్ విద్యాసాగర్,శ్రీలేఖ, ప్రభురాజు,జనవిజ్ఞాన వేదిక కాప్రా, కీసర, మల్కాజ్ గిరి మండల అధ్యక్షులు పటేల్ నర్సింహులు, నరసింహారావు,ప్రధాన కార్యదర్శిలు వెంకట రమణ, ఎం.ఎల్.చౌదరి, శివప్రసాద్ నాయకులు శేషు, సోమయ్యచారి, రవి,రమణరెడ్డి, నాగేశ్వరరావు, కరుణాకర్ రెడ్డి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంట్లోనే అండర్ ఐ మాస్క్‌ను ఇలా తయారు చేసుకోండి

చాలా మంది వ్యక్తులు చర్మ సంరక్షణ కోసం హెర్బల్ ఉత్పత్తులను ఉపయోగించమని సిఫార్సు చేస్తారు, ఎందుకంటే చర్మంపై ఎలాంటి అలర్జీ వచ్చే అవకాశాలు తక్కువ. కళ్ల కింద నల్లటి వలయాలు ఏర్పడటం అనేది చాలా కష్టంగా అనిపించే సమస్య, అయితే నల్లటి వలయాలను వదిలించుకోవడానికి మీకు సహాయపడే కొన్ని సహజ పదార్థాలు ఉన్నాయి. కళ్ల కింద నల్లటి వలయాల సమస్య నుంచి బయటపడేందుకు మార్కెట్‌లో చాలా ఖరీదైన ఐ మాస్క్‌లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం సహజసిద్ధమైన వస్తువులతో ఐ మాస్క్‌లను తయారు చేసి నల్లటి వలయాలను దూరం చేసుకోవచ్చు. కళ్ల కింద లేదా చుట్టూ నల్లటి వలయాలు స్క్రీన్‌పై ఎక్కువ సమయం గడపడం, ప్రతిరోజూ అర్ధరాత్రి వరకు మెలకువగా ఉండటం, ఒత్తిడికి గురికావడం, సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల పోషకాహార లోపం, హార్మోన్ల అసమతుల్యత మొదలైన కారణాల వల్ల కావచ్చు. అందువల్ల, సరైన దినచర్యను నిర్వహించినట్లయితే, మీరు కళ్ల కింద నల్లటి వలయాల సమస్యను నివారించవచ్చు. ఇది కాకుండా, నల్లటి వలయాలు ఉంటే, వాటిని వదిలించుకోవడానికి ఇంట్లో తయారుచేసిన ఐ మాస్క్‌లు కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి.

కళ్ల కింద నల్లటి వలయాలను తొలగించడానికి, కలబంద ఆకుల నుండి తాజా జెల్‌ను తీయండి. అందులో రోజ్ వాటర్ వేసి మెత్తగా రుబ్బుకోవాలి. అందులో కాటన్ ప్యాడ్‌ని ముంచి, మీ కళ్ల కింద నల్లటి వలయాలు ఉన్న చర్మంపై అప్లై చేయండి. కనీసం 5 నిమిషాల తర్వాత ఈ కాటన్ ప్యాడ్‌ని మార్చండి, ఆపై మళ్లీ 5 నిమిషాలు ఉంచి, ఆపై నీటితో మీ ముఖాన్ని కడగాలి. ఇది మీ కళ్ల కింద వాపును తగ్గిస్తుంది , చాలా విశ్రాంతిని అందిస్తుంది. కళ్ల కింద నల్లటి వలయాలను పోగొట్టుకోవడానికి గ్రీన్ టీతో ఐ మాస్క్ కూడా చేసుకోవచ్చు. ఇందుకోసం గ్రీన్ టీ బ్యాగ్ తీసుకుని రోజ్ వాటర్ లో ముంచండి. దీని తర్వాత, ఈ టీ బ్యాగ్‌లను మీ కళ్లపై ఉంచండి. గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి చాలా మేలు చేస్తాయి. అదే సమయంలో, రోజ్ వాటర్ చర్మం యొక్క ఛాయను మెరుగుపరచడంలో , తాజాదనాన్ని నిర్వహించడంలో ప్రభావవంతంగా పరిగణించబడుతుంది.

దోసకాయ అలసిపోయిన కళ్ల నుండి ఉపశమనం కలిగించడానికి , వాపును తగ్గించడానికి ఒక గొప్ప పదార్థం. మీకు నల్లటి వలయాలు ఉంటే, వాటిని వదిలించుకోవడానికి, దోసకాయ రసంలో రోజ్ వాటర్ మిక్స్ చేసి, కొద్దిగా అలోవెరా జెల్ జోడిరచండి. ఈ మిశ్రమంలో దూదిని ముంచి కళ్లపై పెట్టుకోవాలి. అలోవెరా చర్మానికి మాత్రమే మేలు చేస్తుంది, ఇది కాకుండా, అవోకాడో విటమిన్ %జు% పుష్కలంగా పరిగణించబడే పండు, కాబట్టి ఇది చర్మానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అవకాడోను మెత్తగా చేసి, అందులో కలబందను కలపండి. ఈ మిశ్రమాన్ని ప్రభావిత ప్రాంతంపై రాయండి. కొంత సమయం తరువాత, మసాజ్ చేసేటప్పుడు మాస్క్ తొలగించండి. ఈ రెండు పదార్థాలు కళ్ళకు శీతలీకరణ ప్రభావాన్ని అందిస్తాయి, ఇది నల్లటి వలయాలు కాకుండా, వాపు, అలసట మొదలైన వాటి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.



## వారం రోజులు ఉల్లిపాయ తినకపోతే ఏం జరుగుతుంది?

ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదు అనే సామెతను మనం వినే ఉంటాం. దాని అర్థం ఉల్లిపాయ వల్ల అన్ని రకాల ప్రయోజనాలు ఉన్నాయని. అలాంటి ఉల్లిపాయను తరచుగా తీసుకోమని వైద్యులు కూడా చెబుతూ ఉంటారు. కొందరు కూరలతో పాటు తింటే మరికొందరు పచ్చి ఉల్లిపాయ కూడా తింటూ ఉంటారు. పచ్చి ఉల్లిపాయ కూడా తినడానికి ఎంతో బాగా ఉంటుంది అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఇక ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల సమస్యలను కూడా దూరం చేసుకోవచ్చు. ఆ సంగతి పక్కన పెడితే ఉల్లిపాయ ఒక వారం రోజుల పాటు తినకపోతే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఉల్లిపాయల్లో అల్కైల్ ప్రొపైల్ డైసల్ఫైడ్ అనే యాంటీ ఆక్సిడెంట్ పుష్కలంగా ఉంటుంది. ఇది మనకు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి బాగా సహాయపడుతుంది. ఉల్లిపాయల్లో ఫైబర్, విటమిన్ బి 6, ఫోలేట్ వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. కాగా ఉల్లిపాయల్లో ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల మన పొట్ట శుభ్రంగా ఉంటుంది. కాబట్టి ఒక వారం పాటు తినకపోతే మీకు జీర్ణ సమస్యలు వస్తాయి. ఉల్లిపాయలను తింటే మన ఇమ్యూనిటీ పవర్ కూడా బలంగా ఉంటుంది. అదే మీరు ఒక వారం పాటు ఉల్లిపాయలని తినకపోవడం వల్ల మీ శరీరంలో ఎన్నో ముఖ్యమైన పోషకాలు కూడా తగ్గుతాయట. దీంతో మీ ఇమ్యూనిటీ పవర్ కూడా బలహీనంగా మారుతుందని, దీంతో మీకు వ్యాధులు ఎక్కువగా సోకుతాయని చెబుతున్నారు. ఉల్లిపాయల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మెండుగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే మీరు ఉల్లిపాయల్ని వారం పాటు తినకపోతే మీ శరీరంలో వాపు సమస్యలు వస్తాయట. అలాగే ఆక్సీకరణ ఒత్తిడి కూడా పెరుగుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయలు మనల్ని బలంగా ఉంచడానికి కూడా సహాయపడతాయట. అయితే మీరు ఉల్లిపాయల్ని తినడం ఆపేస్తే మీరు బాగా అలసటకు గురవుతారట. అలాగే ఎర్ర రక్త కణాలు ఏర్పడటం, రక్తం గడ్డకట్టడంపై ప్రతికూల ప్రభావం పడుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయల్ని తినడం వల్ల కోపం, దూకుడు, అజ్ఞానం, బద్ధకం, ఆందోళన, లైంగిక కోరికలు వంటి కొన్ని ప్రతికూల భావోద్వేగాలు పెరుగుతాయట. అయితే మీరు వారం పాటు ఉల్లిపాయల్ని తినడం మానేస్తే మీ మనస్సు కూడా ప్రశాంతంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు ఒక వారం రోజులు ఉల్లిపాయల్ని తినకపోవడం వల్ల మీ ఆందోళన కూడా చాలా వరకు తగ్గుతుందని కొంతమంది అంటున్నారు. దీనిని తినకపోవడం వల్ల మీ మెదడు విశ్రాంతి తీసుకోవడానికి సమయం దొరుకుతుందట.



## జామకాయలు తింటే అన్ని రకాల సమస్యలు దూరం

జామకాయ గురించి జామకాయ వల్ల కలిగే ప్రయోజనాల గురించి మనందరికీ తెలిసిందే. జామకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ జామకాయను తరచుగా తీసుకోవడం వల్ల అనేక రకాల ప్రయోజనాలను కూడా పొందవచ్చు. జామకాయల్లో విటమన్ సి మెండుగా ఉంటుంది. జామకాయలో విటమిన్ సి నారింజ కంటే నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుంది. కాగా ఈ విటమిన్ సి మన ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. దీంతో అంటు వ్యాధులు, ఇతర రోగాలకు మనం దూరంగా ఉంటాం. శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. జామ కాయల్లో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఒక జామకాయలో 3 గ్రాముల ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఈ ఫైబర్ ప్రేగు కదలికలను నియంత్రించడానికి సహాయపడుతుందని చెబుతున్నారు.
జామకాయ తినడం మలబద్దకం సమస్య రాదట. జామకాయల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి కూడా ఎంతో బాగా సహాయపడుతుంది. దీన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలను అకస్మాత్తుగా పెరగవట. అలాగే జామకాయ కూడా మన గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడుతుందని చెబుతున్నారు. దీనిలోని పొటాషియం గుండెను సంరక్షిస్తుందట. పొటాషియం ముఖ్యమైన ఖనిజం. ఇది అధిక రక్తపోటును నియంత్రించేందుకు సహాయపడుతుందని, అలాగే గుండె ఆరోగ్యాన్నికాపాడుతుందని చెబుతున్నారు. జామ కాయలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి క్యాన్సర్ తో పోరాడుతాయి. జామ కాయల్లో లైకోపీన్ మెండుగా ఉంటుంది. ఇది క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుందని చెబుతున్నారు. ఈ పండు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుందట. జామకాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది మన ఇమ్యూనిటీ పవర్ ను పెంచడంతో పాటుగా మన చర్మాన్ని కూడా ఆరోగ్యంగా ఉంచుతుందని చెబుతున్నా రు. మన చర్మాన్ని కాంతి వంతంగా, ఆరోగ్యంగా ఉంచే కొల్లాజెన్ ఉత్పత్తికి విటమిన్ సి చాలా అవసరం. ఇది మన చర్మాన్ని దృఢంగా ఉంచుతుంది. చర్మ సమస్యలను కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు.

## టీలో యాలకులు వేస్తున్నారా..?



భారతీయుల వంటకాలలో ఎక్కువగా ఉపయోగించే మసాలా దినుసుల్లో యాలకులు కూడా ఒకటి. ఈ యాలకులను కూరల్లో మాత్రమే కాకుండా స్వీట్లు తయారీలో కూడా ఉపయోగిస్తూ ఉంటారు. ఇది రుచి నుంచి పెంచడంతోపాటు ఆరోగ్యానికి ఎన్నో రకాల ప్రయోజనాలను కూడా అందిస్తుంది. యాలకుల్లో విటమిన్ బి6, విటమిన్ బి3, విటమిన్ సి, జింక్, కాల్షియం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందట. అయితే చాలా మంది యాలకులను టేస్ట్ కోసం, మంచి సువాసన కోసం టీలో వేస్తుంటారు. కానీ మరికొందరు అలా చేసుకోవడానికి ఇష్టపడరు. మరి టీ లో యాలకులు వేసుకొని తాగడం వల్ల ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. యాలకులు వేసిన టీని రెగ్యులర్ గా తాగడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గిపోతాయట. ఎసిడిటీతో బాధపడేవారికి కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. యాలకులు వేసిన టీని తాగితే ఎసిడిటీ, అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు నయమవుతాయట. ఈ టీ మన జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్స్ మెండుగా ఉంటాయి. ఇవి హైబీపీని కంట్రోల్ చేయడానికి బాగా సహాయపడుతుందట. అందుకే అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారు యాలకులు కలిపి టీని రెగ్యులర్ గా తాగితే అధిక రక్తపోటు నియంత్రణలో ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అలాగే ఈ టీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కూడా ఉపయోగపడుతుందట. ఈ టీని ప్రతిరోజూ తాగితే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయట. కాబట్టి డయాబెటీస్ ఉన్నవారు యాలకులు వేసిన టీని రోజూ తాగడం మంచిదని చెబుతున్నారు. యాలకులు మన ఇమ్యూనిటీ పవర్ ను పెంచడానికి సహాయపడతాయట. వీటిలో రోగనిరోధక శక్తిని పెంచే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. యాలకుల టీని తాగితే దగ్గు, జలుబు సమస్యలు తగ్గిపోతాయట. అలాగే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కూడా నయమవుతుందని చెబుతున్నారు. యాలకులు వేసిన టీ బెల్లీ ఫ్యాట్ రాకుండా చేయడంలో కూడా చాలా ఎఫెక్టీవ్ గా పనిచేస్తుందట. ఎలా అంటే ఈ టీ మీ శరీరంలో అదనపు కొవ్వు పేరుకుపోకుండా చేయానికి జీవక్రియను పెంచుతుంది. అలాగే ఈ టీ తాగితే గుండె జబ్బులు వచ్చే రిస్క్ కూడా తగ్గుతుందట.



# క్రికెట్‌ను కొన్నేళ్లు ఆస్వాదించాలని అనుకుంటున్నా

## - ధోని

చెన్నై: వచ్చే ఏడాది ఐపీఎల్‌లో ధోని ఆడడంపై నెలకొన్న అనిశ్చితి తొలగినట్లే. 2025 సీజన్‌లో తాను ఆడబోతున్నట్లు అతడు సూచనప్రాయంగా చెప్పాడు. "నా క్రికెట్ కెరీర్లో చివరి కొన్నేళ్లను ఆస్వాదించాలనుకుంటున్నా. క్రికెట్ లాంటి ప్రొఫెషనల్ క్రీడను ఆడుతున్నప్పుడు ఒక ఆటలా దాన్ని ఆస్వాదించడం కష్టం. కానీ నేను అలా ఆస్వాదించాలని అనుకుంటున్నా. తేలిక కాదు. భావోద్వేగాలు కలుగుతూనే ఉంటాయి" అని ఓ కార్యక్రమంలో ధోని వ్యాఖ్యానించాడు. "రెండున్నర నెలల పాటు ఐపీఎల్ ఆడాలంటే నేను తొమ్మిది నెలలు ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలి. అందుకు ప్రణాళిక అవసరం. కానీ అదే సమయంలో సరదాగానూ గడపాలి. నా ప్రణాళిక సరళంగా ఉంటుంది. 15, 20, 25 రోజులు సాధన చేస్తా. ఆ తర్వాత 15-20 రోజులు విశ్రాంతి తీసుకుంటా. లయలో ఉండడానికి ఇది నాకు ఉపయోగపడుతుంది. కోరుకున్న ఆహారాన్ని తింటా. ట్రెయినింగ్ మొదలెడితే ఆహార నియంత్రణ పాటిస్తా" అని ధోని అన్నాడు. మరోవైపు ధోని మరో సీజన్‌కు సిద్ధంగా ఉండడం తమకు సంతోషాన్నిస్తోందని చెన్నై సూపర్‌కింగ్స్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కాశీ విశ్వనాథన్ అన్నాడు. ఆశ్చర్యకరంగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ కాకుండా ఆల్‌రౌండర్ జడేజా.. చెన్నై నంబర్‌వన్ రిటెన్షన్ ఉండబోతున్నట్లు సమాచారం.



# రోహిత్, కోహ్లీకి షాక్..

## కీలక నిర్ణయం తీసుకున్న గంభీర్

న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌లో పేలవ ప్రదర్శనతో టీమిండియా విమర్శలు ఎదుర్కొంటుంది. వరుసగా రెండు టెస్టుల్లో ఓడి ఇప్పటికే సిరీస్ కోల్పోయిన రోహిత్ సేన మూడో టెస్టులోనైనా నెగ్గి పరువు కాపాడుకోవాలనుకుంటున్నది. అలాటెగే, వచ్చే నెలలో ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి కూడా సిద్ధం కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. సీనియర్ ఆటగాళ్లకు ఇచ్చే ఆప్షనల్ ట్రైనింగ్ సెషన్‌ను రద్దు చేసినట్టు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏదైనా సిరీస్‌కు ముందుగానీ, మ్యాచ్‌కు ముందుగానీ ట్రైనింగ్ సెషన్లు నిర్వహిస్తారు. సాధారణంగా రోహిత్, కోహ్లీ, బుమ్రాతోపాటు పలువురు సీనియర్ ప్లేయర్లకు ట్రైనింగ్ సెషన్ నుంచి మినహాయింపు ఇస్తుంటారు. గాయాలపాలవుతారని లేదా వ్యక్తిగత పనుల నిమిత్తం వారికి రెస్ట్ ఇచ్చేవాళ్లు. ఇకపై సీనియర్లకు ఆ అవకాశం లేదు. ప్రతి ఒక్కరూ సాధనకు హాజరు కావాల్సిందేనని ఆటగాళ్లు గంభీర్ స్పష్టం చేసినట్టు తెలిసింది. అయితే, ఇది మూడో టెస్టుకు మాత్రమేనా లేదంటే పూర్తిగా రద్దు చేశారా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. కివీస్‌తో మూడో టెస్టు వాంఖడే వేదికగా వచ్చే నెల 1 నుంచి ప్రారంభంకానుంది.



# కివీస్ చేతిలో భారత మహిళల ఓటమి

**అహ్మదాబాద్:** బ్యాటింగ్‌లో భారత మహిళల అస్థిరత్వం కొనసాగుతూనే ఉంది. బ్యాటుతో తడబడ్డ హర్మన్‌ప్రీత్ బృందం ఆదివారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో 76 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చేతిలో పరాజయంపాలైంది. కెప్టెన్ సోఫీ డివైన్ (79) అదిరే ఆల్‌రౌండర్ ప్రదర్శనతో కివీస్ విజయంలో కీలక పాత్ర పోషించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ 9 వికెట్లకు 259 పరుగులు చేసింది. ఓపెనర్ సుజీ బేట్స్ (58), ప్లిమ్మర్ (41) తొలి వికెట్‌కు 87 పరుగులు జోడించి అదిరే ఆరంభాన్నిచ్చారు. ఆ తర్వాత సోఫీ కీలక ఇన్నింగ్స్ ఆడింది. ఆమె.. మ్యాడీ గ్రీన్ (42బీ 41 బంతుల్లో 5ఐ4)తో అయిదో వికెట్‌కు 82 పరుగులు జోడించింది. రాధా యాదవ్ (4/69) నాలుగు వికెట్లు పడగొట్టినా.. ధారాళంగా పరుగులిచ్చింది. దీప్తి శర్మ (2/30) కట్టుదిట్టంగా బౌలింగ్ చేసింది. ఛేదనలో భారత జట్టు తేలిపోయింది. బ్యాటుతో తడబడ్డ ఆ జట్టు 47.1 ఓవర్లలో 183 పరుగులకే ఆలౌటైంది. క్రమం తప్పకుండా వికెట్లు పోవడంతో చాలా ముందే భారత్ ఓటమి ఖాయమైంది. టెయిలెండర్ రాధ యాదవ్ (48) టాప్ స్కోరర్ కావడం విశేషం. ఓ దశలో 27 ఓవర్లలో 108 పరుగులకే 8 వికెట్లు కోల్పోయిన భారత్‌ను ఆమె ఆదుకుంది. సైమా ఠాకూర్ (29)తో ఎనిమిదో వికెట్‌కు 70 పరుగులు జోడించింది. సోఫీ డివైన్, తహుహు (3/42), జెస్ కెర్ (2/49), కార్సన్ (2/32) భారత్ పతనాన్ని శాసించారు. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను కివీస్ 1-1తో సమం చేసింది. చివరి వన్డే మంగళవారం జరుగుతుంది.



# పాక్ కెప్టెన్‌గా రిజ్వాన్

లాహోర్: పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కొత్త కెప్టెన్ బాధ్యతలను వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్‌కు అప్పజెప్పింది. సుమారు ఏడాదిన్నర కాలంగా ఫామ్‌లేమితో బాధపడుతూ జట్టును విజయవంతంగా నడపలేక పోతున్న మాజీ సారథి బాబర్ ఆజమ్ కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పగా ఆ స్థానాన్ని రిజ్వాన్ భర్తీ చేయనున్నాడు. త్వరలో పాక్.. ఆస్ట్రేలియా, జింబాబ్వే పర్యటనలకు వెళ్లనున్న నేపథ్యంలో పీసీబీ కొత్త సారథి పేరును ఖరారుచేయడం గమనార్హం. ఇక ఆదివారం పీసీబీ ప్రకటించిన సెంట్రల్ కాంట్రాక్టుల జాబితాలో స్టార్ పేసర్ షహీన్ షా అఫ్రిది 'ఏ' కేటగిరీ నుంచి 'బీ'కి పడిపోయాడు. టెస్టు సారథి షాన్ మసూద్.. 'డీ' నుంచి 'బీ'కు ప్రమోట్ అయ్యాడు. బాబర్, రిజ్వాన్ 'ఏ' కేటగిరీలో తమ కాంట్రాక్టులను నిలుపుకున్నారు. స్వదేశంలో ఇంగ్లండ్‌తో సిరీస్‌కు బాబర్‌ను పక్కనబెట్టడంపై వ్యాఖ్యానించిన ఫకర్ జమాన్ సెంట్రల్ కాంట్రాక్టును కోల్పోయాడు.

# షమీ లేకపోవడం లోటే..

## ఆసీస్ హెడ్‌కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్

సిడ్నీ: త్వరలోనే ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్న భారత జట్టులో సీనియర్ పేసర్ మహ్మద్ షమీ లేకపోవడం రోహిత్ సేనకు పెద్ద ఎదురుదెబ్బ అని ఆసీస్ హెడ్‌కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ అభిప్రాయపడ్డాడు. అయితే షమీ లేకపోయినా రిజర్వ్ పేసర్లు సైతం ఆసీస్‌లో సంచలనాలు సృష్టించగలరని తమకు తెలుసునని ఆ మేరకు తాము సిద్ధమయ్యామని తెలిపాడు. ఓ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో డొనాల్డ్ మాట్లాడుతూ.. 'ఆసీస్‌కు రాబోయే భారత జట్టులో షమీ లేకపోవడం భారీ లోటు. గత సిరీస్‌లలో అతడు తన పేస్, కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో మా బ్యాటర్లను ఎన్నో ఇబ్బందులకు గురిచేశాడు. షమీ లేకపోవడం మాకు కలిసొచ్చేదే కానీ అతడు లేకపోయినా బుమ్రా నేతృత్వంలోని భారత పేస్ దళం అద్భుతాలు చేయగలదని మాకు తెలుసు. గత సిరీస్‌లో రిజర్వ్ బౌలర్లతో బరిలోకి దిగినా భారత్ మెరుగైన ఫలితాలు సా వారిని తక్కువగా అంచనా వేయ అని చెప్పాడు. నవంబర్ 22 నుంచి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి తెరలేవనుంది.






# డబ్ల్యూటీటీలో మనిక బత్రా ఓటమి

**మాంటెపెలియర్ (ఫ్రాన్స్):** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) చాంపియన్స్ టోర్నీలో భారత స్టార్ ప్యాడ్లర్ మనిక బత్రా పోరా టం క్వార్టర్స్‌లోనే ముగిసింది. మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో మనిక.. 8-11, 8-11, 10-12తో క్వియాన్ టియాన్యి (చైనా) చేతిలో అపజయం పాలైంది. 25 నిమిషాల్లోనే ముగిసిన ఈ పోరులో టియాన్యి జోరు ముందు మనికా నిలవలేకపోయింది. ఈ టోర్నీలో క్వార్టర్స్ చేరిన తొలి భారత ప్యాడ్లర్‌గా రికార్డులకెక్కిన ఆమె.. ప్రిక్వార్టర్స్‌లో ప్రపంచ 14వ ర్యాంకర్ బెర్నాడట్టె (రొమానియా)ను ఓడించినా కీలక మ్యాచ్‌లో ఓడింది..